సంత్ నిరంకారి సేవలు అభినందనీయం

● మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

బొడ్రాయిబజార్, ఏప్రిల్ 21 : సమాజంలో సంత్ నిరంకారి ఆధ్యాత్మిక సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. మానవ ఐక్యతా దినోత్సవం సందర్భంగా సంత్ నిరంకారి ఆధ్వర్యంలో ఆదివారం ఆ సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సంత్ నిరంకారి ముఖి కడారు సరళాదేవి మాట్లాడుతూ.. బాబా బలిదానం సందర్భంగా మానవ ఐక్యత దినోత్సవంలో భాగంగా ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

మానవులు ప్రతి ఒక్కరూ ప్రేమ ప్రీతితో సన్మార్గంలో నడిచి సద్భావంతో మెలగాలన్నదే సంత్ నిరంకారి లక్ష్యమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిశోర్, సంత్ నిరంకారి సభ్యులు కడారి నర్సింహారెడ్డి, విద్యాసాగర్, రమాదేవి, శోభ, నిర్మల, అంజలి, రాజేశ్, హరీశ్ పాల్గొన్నారు.

ప్రజలు చైతన్యంతో ఓటేయాలి

● మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

హుజూర్‌నగర్‌లో విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

హుజూర్‌నగర్, ఏప్రిల్ 21 : లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు చైతన్యవంతంగా ఆలోచించి ఓటు వేయాలని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. దేశంలో అవకాశవాద రాజకీయాలు పెరిగిపోతున్నాయని, సంతలో సరుకులాగా ఓట్లు సీట్లు కొనుగొలు చేస్తున్నట్లు చెప్పారు. వాటన్నింటిని ప్రజలు గమనించి ప్రజల కోసం, సమాజ అభివృద్ధి కోసం పాటుపడే లౌకికవాదులను ఎన్నుకోవాలన్నారు. మతం పేరుతో సెంటిమెంట్‌ను ఉపయోగించి అధికారంలోకి రాగానే ప్రజలను దోచుకుంటున్నారని విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పల్లె వెంకట్‌రెడ్డి, దుగ్గి బ్రహ్మం, హుస్సేన్, పట్టేపు సైదులు, పాశం వెంకటనారాయణ, పురుషోత్తం పాల్గొన్నారు.

సమాజ చైతన్యంలో కవుల పాత్ర కీలకం

● ప్రముఖ వాగ్గేయకారుడు, కవి సిద్ధార్థ

ప్రముఖ వాగ్గేయకారుడు, కవి సిద్ధార్థకు కవిరాజ్ పురస్కారాన్ని అందజేస్తున్న కవి కవిరాజ్

బొడ్రాయిబజార్, ఏప్రిల్ 21 : సమాజాన్ని చైతన్యపరుచడంతో కవులు, కళాకారులది ప్రముఖ పాత్రని ప్రముఖ వాగ్గేయకారుడు, కవిరాజ్, సాహితీ పురస్కార గ్రహీత సిద్ధార్థ అన్నారు. ఆదివారం సాయంత్రం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సుధా బ్యాంక్ ఆడిటోరియంలో మనమ్ వికాస్ వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కవిరాజ్ 56వ కవి సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నాటి తెలంగాణ సాయుధ పోరాటం మొదలుకుని నిన్నటి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం వరకు కవులు, కళాకరులు తమ కవితలు, రచనల, ప్రదర్శనల ద్వారా ప్రజలను చైతన్యం చేసినట్లు చెప్పారు. 56 సంవత్సరాలుగా కవిరాజ్ కవి సమ్మేళనం నిర్వహించడం కవిరాజ్ గొప్పతనానికి, సాహిత్యాభిలాషకు నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా పలువురు కవులు తమ కవిత్వాలను గద్య, పద్య రూపంలో వినిపించారు. అనంతరం ప్రముఖ వాగ్గేయకారుడు సిద్ధార్థకు కవిరాజ్ చేతుల మీదుగా కవిరాజ్ 56వ పురస్కారాన్ని అందజేశారు. ప్రముఖ కవి కవిరాజ్‌ను కవులంతా కలిసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మనమ్ వికాస్ వేదిక అధ్యక్షుడు పెద్దిరెడ్డి గణేశ్, కె.రాందాస్, గండూరి శంకర్, కవులు బెల్లి యాదయ్య, పునాస వెంకట్, పుప్పాల కృష్ణమూర్తి, వేముల వెంకటేశ్వర్లు, జి.వెంకటేశ్వర్లు, తూల శ్రీనివాస్, శీల అవిలేను, సరికొండ నర్సింహారావు, ఎబెల్ శశి, డాక్టర్ బంటు కృష్ణ, ఎంసీ రోజా, చకిలం కవిత, మనం వికాస్ వేదిక సభ్యులు, ప్రముఖ న్యాయవాది జె.శశిదర్, గెల్లి అంజన్‌ప్రసాద్, చిట్టిపాక వీరయ్య పాల్గొన్నారు.

NCL HIGH SCHOOL & JUNIOR COLLEGE
(C/o. NCL Industries Limited - Nagarjuna Cement)
Simhapuri, Mattampally Mandal, Suryapet District – 508204
WALK-IN INTERVIEW
Teachers for **Social Studies (High School), E.V.S (Primary), Hindi (Middle School) English (Middle & High School), Physical Science (High School) Mother Teacher, P.E.TS – B.Ed Graduates** in relevant subjects having minimum of 2 years' experience in a reputed School.
Candidates meeting the above criteria may **walk-in** for an interview, with their testimonials between **8.30 am and 5.00 pm on 24th & 25th April 2024 (Wednesday & Thursday)** at **NCL HIGH SCHOOL & JUNIOR COLLEGE** Simhapuri, Mattapalli Village Mattampally Mandal, and Suryapet District – 508204.
Contact No: +91 9490436818 or +91 7997991494.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

LOST
I am Mididoddi Kanakamma D/o. Mididoddi Bixamaiah, R/o. H.No.1-106, Mothkur, Mothkur (M), Yadadri, TS., On 02-04-2024 I've Lost My Class X Pass Certificate issued by SSC Board in the year of 2009. My School name is ZPHS Ammanabole and Roll No.1026203050. If any body found. Cont:8106797730.

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K ఏజెంట్ కమీషన్. 6K. Ph: 9640258899, 9640468899.
NT-311831-AI

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ పర్వతపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | తుంగతుర్తి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777636 | తొలుపునూరి : 9182777638

మందకొడిగా ధాన్యం కొనుగోళ్లు

- ఇబ్బందులు పడుతున్న రైతన్నలు
- పక్షం రోజులుగా ఎదురు చూపులు
- లారీల కొరతతో కాంటాలు కాని వైనం
- కొనుగోళ్లు త్వరగా జరుపాలని అన్నదాతల వేడుకోలు

గుండెపురి ఐకేపీ కేంద్రంలో కొనుగోలు కాకుండా ఉన్న వరి ధాన్యం

తిరుమలగిరి, ఏప్రిల్ 21 : తిరుమలగిరి మండంలో వరి ధాన్యం కొనుగోళ్లు మందకొడిగా సాగుతున్నాయి. దాంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో పీఏసీఎస్, మెప్మా, ఐకేపీ ఆధ్వర్యంలో మొత్తం 21 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు ఆయా కొనుగోలు కేంద్రాలకు 80 వేల క్వింటాళ్లకు పైగా ధాన్యం వచ్చింది. కానీ కేవలం 12 వేల క్వింటాళ్ల ధాన్యం మాత్రమే తూకం వేశారు. ఇంకా 60 వేల క్వింటాళ్లకు పైగా ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉన్నది.

కనీస సౌకర్యాలు కరువు..

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కనిపించడం లేదు. తాగునీరు, టెంటు, ప్యాడీ క్లీనర్ యంత్రాలు, తూకం యంత్రాలు, తేమ యంత్రాలు, టార్పిన్లు ఆయా కేంద్రాల్లో ధాన్యం నిల్వలకు తగ్గట్టుగా లేవు. వర్షాలు వస్తే ధాన్యం తడిసి ముద్దయ్యే అవకాశాలు ఉన్నాయి. లారీల కొరత తీవ్రంగా వేధిస్తున్నది. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం నుంచి రోజుకు ఒక లారీ ధాన్యం మాత్రమే ఎగుమతి జరుగుతున్నందటే పరిస్థితి ఏ విధంగా ఉన్నదో అర్థం చేసుకోవచ్చు.

ఇప్పటికీ కాంటాలు కాని ధాన్యం కేంద్రాలు..

గుండెపురి ధాన్యం కొనుగోలు కేంద్రంలో 80 రాశులకు పైగా ఉన్నాయి. శనివారం మాయిశ్చర్ చూశారు. సోమవారం కాంటాలు పెట్టి లారీలకు ఎగుమతులు చేసే అవకాశం ఉన్నది. అలాగే తిరుమలగిరి పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో 20 వేల బస్తాల వరి ధాన్యం వచ్చింది. కానీ 5 వేల బస్తాల ధాన్యం మాత్రమే లారీల్లో ఎగుమతి చేశారు. మర్రికుంటతండా, కన్నారెడ్డికుంట తండా, వెలిశాలతో పాటు పలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు మందకొడిగా సాగుతున్నాయి.

ప్యాడీ క్లీనర్ మిషన్ లేకపోవడంతో వెలిశాల గ్రామంలోని కొనుగోలు కేంద్రంలో వడ్లను తూర్పారపడుతున్న మహిళలు

లారీల కొరత తీర్చి ధాన్యం ఎగుమతి చేయాలి

ధాన్యం కొనుగోళ్లు వెంటవెంటనే జరగడం లేదు. వారాల కొద్ది ధాన్యానికి కాపలా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. రోజుకు ఒకటి రెండు లారీలు మాత్రమే ధాన్యం ఎగుమతి చేస్తున్నారు. లారీలో 600 బస్తాలు మాత్రమే ఎగుమతి జరుగుతుంది. రోజుకు ఒక్క లారీ మాత్రమే ఎగుమతి జరుగుతుంది. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో 20 వేల క్వింటాళ్ల ధాన్యం బస్తాలు ఉన్నాయి. అధికారులు వెంటనే లారీలు ఎక్కువ మొత్తంలో వచ్చేలా చూసి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను కోరుతున్నా.

- లకావత్ ఈరు, రైతు, కన్నారెడ్డికుంట తండా, తిరుమలగిరి

కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

● బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కృష్ణానాయక్

గరిడేపల్లి, ఏప్రిల్ 21 : నల్లగొండ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. రైతు బిడ్డకు మాత్రమే రైతుల బాధలు తెలుసునని కాబట్టి రైతులంతా కృష్ణారెడ్డికి ఓటు వేసి గెలిపించాలన్నారు. అసెంబ్లీ ఎన్నికలప్పుడు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో ఎన్నింటిని సక్రమంగా అమలు చేస్తుందో ఓటర్లు అర్థం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ నాయకులకు పదవులపై ఉన్న వ్యామోహం ప్రజలపై ఉండదన్నారు. ప్రజలకు అన్ని విధాల మేలు జరగాలంటే లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

నేటి నుంచి వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

● 23న కల్యాణం

మేళ్లచెర్వు, ఏప్రిల్ 21 : మేళ్లచెర్వులో కొలువై ఉన్న గోదా భూనీలా సమేత వేంకటేశ్వరస్వామి, నరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం ప్రారంభం కానున్నాయి. బుధవారం వరకు కొనసాగనున్నాయి. వార్షికోత్సవాలకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. 22న స్వామివారిని పెండ్లి కుమారుడిని చేయడంతో పాటు ధ్వజారోహణ, 23న గ్రామోత్సవం, ఎదుర్కోళ్లు, స్వామివారి కల్యాణం, 24న వసంతోత్సవం, చక్రస్నానం, పూర్ణాహుతి జరుగనున్నట్లు అర్చకుడు నరగిరినాథుని రంగభట్టాచార్యులు తెలిపారు.

నేడు చివ్వెంల మండల సర్వసభ్య సమావేశం

చివ్వెంల, ఏప్రిల్ 21 : మండల సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సంతోశ్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ ధరావత్ కుమారీ బాబునాయక్ అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ఈ సమావేశంలో మండలంలో మూడు నెలలుగా చేసిన అభివృద్ధి పనులు, పురోగతిలో ఉన్న పనులు, సమస్యలపై సమీక్షించనున్నట్లు వెల్లడించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని పేర్కొన్నారు.

రేపు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం

బొడ్రాయిబజార్, ఏప్రిల్ 21 : హనుమజ్జయంతి సందర్భంగా ఈ నెల 23న మంగళవారం సాయంత్రం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని భగవద్గీతా మందిరంలో సాయంత్రం 6 గంటలకు భానుపురి శ్రీనివాస భజన మండలి ఆధ్వర్యంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహిస్తున్నట్లు భజన మండలి అధ్యక్షుడు నాగవెల్లి దశరథ, కోశాధికారి రాగి భాస్కరాచారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో తెలుగు ఉపన్యాసకులు డాక్టర్ రామడుగు రాంబాబుచే ఆధ్యాత్మిక ప్రవచనం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కార్యకర్తలకు బీఆర్ఎస్ కొండంత అండ

● పార్టీ రాష్ట్ర నాయకుడు మారిపెద్ది శ్రీనివాస్

గరిడేపల్లి : కాల్వపల్లిలో గురుమూర్తిని పరామర్శిస్తున్న మారిపెద్ది శ్రీనివాస్

గరిడేపల్లి, ఏప్రిల్ 21 : కార్యకర్తలకు బీఆర్ఎస్ కొండంత అండ అని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ పార్టీ బీసీ సెల్ మండల నాయకుడు యల్లావుల గురుమూర్తిని ఆదివారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పార్టీ అధికారంలో ఉన్నప్పుడే కాకుండా ఎల్లప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటుందన్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి కార్యకర్తల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. కావునా కార్యకర్తలు ఎవరూ అధైర్య పడొద్దన్నారు.

వ్యాపారులు నాణ్యమైన మాంసాన్నే విక్రయించాలి

● సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

బొడ్రాయిబజార్, ఏప్రిల్ 21 : సూర్యాపేట పట్టణంలో మాంసం విక్రయించే వ్యాపారులు నిబంధనల మేరకు నాణ్యమైన మాంసాన్ని మాత్రమే విక్రయించాలని లేనిపక్షంలో జరిమానాలు తప్పవని మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ హెచ్చరించారు. ఆదివారం మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్‌తో కలిసి స్థానిక కబేలాను పరిశీలించారు. వెటర్నరి డాక్టర్ జానయ్యతో జీవాలకు వైద్య పరీక్షలు నిర్వహించి మున్సిపల్ ముద్ర వేసిన అనంతరం యాటలను కోయించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. పట్టణంలో మటన్ వ్యాపారులు మున్సిపల్ కబేళాలో మున్సిపల్ ముద్ర కలిగిన మాంసాన్ని మాత్రమే విక్రయించాలని ఆ మాంసాన్ని మాత్రమే ప్రజలు కొనుగోలు చేయాలన్నారు. ప్రతి ఆదివారం ఇలాగే జరుగుతుందని వైద్య పరీక్షలు పూర్తైన వెంటనే ముద్ర వేసిన మాంసాన్ని మాత్రమే ప్రజలు కొనుగోలు చేయాలని సూచించారు. వైద్య పరీక్షలు చేయకుండా నేరుగా మాంసాన్ని అమ్మితే రూ.10 వేల జరిమానతో అట్టి మాంసంపై పినాయిల్ పోయడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్లు మస్కాపురం సురేశ్, బూర సతీశ్, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ శివప్రసాద్, మున్సిపల్ జవాన్లు కొండేటి వెంకన్న, పరశురాములు, పొతుగంటి వేణు, శ్రవణ్‌కుమార్, కంరుద్దీన్, దండ ఉపేందర్, మహేశ్, నరసింహ పాల్గొన్నారు.

నేటి బీఆర్ఎస్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

● పార్టీ మండలాధ్యక్షుడు పిచ్చయ్య

మఠంపల్లి, ఏప్రిల్ 21 : మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం ఉదయం 10 గంటలకు జరిగే బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. సమావేశానికి ముఖ్య అతిథులుగా పార్టీ కో ఆర్డినేటర్, ఉన్నత విద్యా మండలి బోర్డు మాజీ డైరెక్టర్ ఒంటెద్దు నరసింహారెడ్డి, జిల్లా నాయకులు హాజరు కానున్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులు, బూత్ కన్వీనర్లు, పార్టీ అనుబంధ సంఘబూలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సంజీవరెడ్డి మృతి

సంజీవరెడ్డి

ఆత్మకూర్.ఎస్, ఏప్రిల్ 21 : బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, పాత సూర్యాపేట మాజీ సర్పంచ్ పన్నాల సంజీవరెడ్డి (60) అనారోగ్యంతో ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారు. మృతదేహాన్ని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, నూతనకల్ జడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, మర్ల చంద్రారెడ్డి, ముద్దం కృష్ణారెడ్డి, పుట్ట కిశోర్, సంజీవరెడ్డి, బయ్య మల్లికార్జున్, సుందరయ్య, అహల్య, దామోదర్‌రెడ్డి, రామచంద్రయ్య, లచ్చయ్య ఉన్నారు.

బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే ప్రమాదంలో ప్రజాస్వామ్యం

హుజూర్‌నగర్‌లో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

- ప్రధాని మోదీ విధానాలతో విసిగిపోయిన దేశ ప్రజలు
- రాష్ట్ర భారీ నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్, ఏప్రిల్ 21 : కేంద్రంలో బీజేపీ ఆధికారంలోనికి వస్తే దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం పెను ప్రమాదంలో పడుతుందని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరి రఘువీరారెడ్డి గెలుపు కోసం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్‌కు 25 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని కేసీఆర్ చెప్పడం దశాబ్దంలో పెద్ద జోక్ అని ఎద్దేవా చేశారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత బీఆర్ఎస్ పార్టీ బంగాళా ఖాతంలో కలవడం ఖాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ వల్లనే తెలంగాణంలో కరువు ఏర్పడిందన్నారు. ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించేందుకు సీఎం రేవంత్‌రెడ్డితో జట్టు కట్టి క్రికెట్ టీమ్ లాగా మంత్రులందరూ కష్టపడుతున్నారని తెలిపారు. నాగార్జున సాగర్ జలాశయం నిర్మించి 70 సంవత్సరాలు దాటినా సాగునీరు అందిస్తున్నదని, కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుకు కుప్ప కూలి పోయిందన్నారు. 10 సంత్సరాల పాటు కేసీఆర్ కుటుంబ రాష్ట్రాన్ని ఆర్థికంగా ధ్వంసం చేసిందని దుయ్య బట్టారు. రాష్ట్రంలో ప్రజలకు బీఆర్ఎస్ అవసరం లేదని, పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీకి డిపాజిట్లు రావడం కూడా కష్టమన్నారు. బీఆర్ఎస్‌కు భవిష్యత్ లేదని అపార్టీ కనుమగురు కావాల్సిన సమయం వచ్చిందన్నారు. భారత దేశంలో ఉన్న 542 నియోజకవర్గంలో మొదటి విడతలో 102 నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగితే అన్ని ఎగ్జిట్ పోల్స్ భారతదేశంలో ఇండియా కూటమి గెలుపొందుతుందని సర్వేలు చూపుతున్నట్లు తెలిపారు. జూన్ 9 వతేదీన రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి ప్రమాణ స్వీకారం చేస్తారని వెల్లడించారు. బీజేపీ 10 సంవత్సరాల కాలంలో తెలంగాణకు చేసింది శూన్యమన్నారు. పార్లమెంటులో 145 మంది ఎంపీలను సస్పెండ్ చేసిన సిగ్గు లేని ఘనత మోదీ ప్రభుత్వానిదని మండి పడ్డారు. దేశంలో నిరుద్యోగ , పేదరికం పెరిగిపోయిందన్నారు. మతం పేరుతో దేశాన్ని విచ్ఛినం చేసేందుకు మోడీ కుట్రలు చేస్తున్నారన్నారు. ప్రజాస్వామ పరిరక్షణ కొరకు భారత దేశంలోనే అత్యధిక మెజార్టీతో నల్లగొండ లోక్‌సభ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి ని ఎంపీగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జానారెడ్డి, ఎమ్మెల్యేలు ఉత్తమ్ పద్మావతి, బత్తుల లక్ష్మారెడ్డి,

నాయకులు చందర్‌రావు, శంకర్, యరగాని నాగన్న, మంజూనాయక్, మల్లిఖార్జున్, గెల్లి అర్చనారవి, కోతిసంపత్‌రెడ్డి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సత్తయ్యగౌడ్, పక్కన మాజీ ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

సమిష్టి కృషితో పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలి

వంద రోజుల్లోనే ప్రజల విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్ రోడ్డు షోలను విజయవంతం చేయండి

మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య, ఎన్నికల సమన్వయ కర్త కటికం

కోదాడ, ఏప్రిల్ 21 : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు పార్టీ శ్రేణులు సమిష్టి కృషితో పని చేయాలని పార్లమెంట్ ఎన్నికల సమన్వయకర్త కటికం సత్తయ్యగౌడ్ అన్నారు. కోదాడలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆదివారం మోతె, నడిగూడెం, మునగాల ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వంద రోజుల్లోనే రేవంత్ సర్కారు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని, ఈ విషయాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు బీఆర్ఎస్ కార్యకర్తలు వివరించాలన్నారు. ఉద్యమ నేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాలల్లో అభివృద్ధి చేసి దేశంలో అగ్రస్థానంగా నిలిపిన పరిస్థితులను, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక బీఆర్ఎస్ నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేస్తున్న వాస్తవాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో సాగు, తాగునీరు అందించలేక కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు ఎత్తేసిందని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ ఈ నెల 23 సాయంత్రం మోతె, నడిగూడెం, మునగాల మండలాలో పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి రోడ్డు షోలను విజయవంతం చేసేందుకు నాయకులు సన్నద్ధం కావాలన్నారు. మండల కేంద్రంలో నిర్వహించే ఈ సమావేశాలకు ఐదు వేలకు పైగా శ్రేణులు పాల్గొనే విధంగా కృషి చేయాలని కోరారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, తొగరు రమేశ్, పల్లా నర్సిరెడ్డి, సొసైటీ చైర్మన్లు సత్యనారాయణ, రామ్‌రెడ్డి, సీతారాములు పాల్గొన్నారు.

సూర్యాపేటలో ఈదురు గాలుల వర్షం

- పలు చోట్ల తెగిన కరెంట్ తీగలు, కూలిన చెట్లు
- వర్షంతో ఉపశమనం పొందిన ప్రజలు

జిల్లా కేంద్రంలోని ఖమ్మం రోడ్డులో రోడ్డుపై కూలిన చెట్టు

బొడ్రాయిబజార్, ఏప్రిల్ 21 : సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆదివారం సాయంత్రం సుమారు గంట పాటు ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ఉదయం నుంచి భానుడు ప్రతాపం చూపగా సాయంత్రం వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. జిల్లా కేంద్రంలోని 2, 8, 17, 29, 21, 40 వార్డుల్లో కరెంట్ తీగలు తెగిపోయాయి. చెట్లు కూలి రోడ్లపై అడ్డంగా పడ్డాయి. దాంతో రవాణాకు కొంత అసౌకర్యం కలిగింది. సుమారు రెండు గంటల పాటు కరెంట్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. వెంటనే సంబంధిత శాఖల అధికారులు రంగంలోకి దిగి విద్యుత్‌ను పునరుద్ధరించారు. అలాగే మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది రోడ్లపై కూలిన చెట్లను తొలగించారు. నెల రోజులుగా అధిక ఉష్ణోగ్రతలతో ఇబ్బందులు పడుతున్న పట్టణ ప్రజలకు చిన్నపాటి వర్షం కొంత ఉపశమనం కలిగించింది.

కోదండ రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు

ధ్వజస్తంభ ప్రతిష్ఠలో పాల్గొన్న ప్రజలు

నేరేడుచర్ల, ఏప్రిల్ 21 : నేరేడుచర్ల పట్టణంలో నూతనంగా నిర్మించిన కోదండ రామాలయంలో దేవతామూర్తుల విగ్రహాలు, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. దేవత